


అవార్డు అందుకుంటున్న ఎల్‌అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి, చిప్లుంకర్

# మెట్రోకు ఎంఆర్‌టీఎస్ ప్లాటినం సర్టిఫికేషన్

హైదరాబాద్ సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైల్ నగరంలోని 57 మెట్రోస్టేషన్లకు ప్రతిష్ఠాత్మకమైన ఐజీబీసీ గ్రీన్ ఎగ్జిస్టింగ్ ఎంఆర్‌టీఎస్(మాస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం) ప్లాటినం సర్టిఫికేషన్ సాధించినట్లు సంస్థ వెల్లడించింది. రెడ్ లైన్, బ్లూలైన్, గ్రీన్‌లైన్ కారిడార్లలోని స్టేషన్‌లన్నీ ఈ సర్టిఫికెట్ సాధించడం ద్వారా దేశంలోనే మొదటిసారిగా ఇలాంటి సర్టిఫికేషన్ పొందిన మొదటి సంస్థగా నిలిచిందని చెప్పింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఆధ్వర్యంలో ఇటీవల బెంగళూరులో జరిగిన గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్- 2024లో ఎల్‌అండ్‌టీ ధ్రువీకరణను పొందింది. సర్టిఫికేషన్ అవార్డును ఐజీబీసీ ఛైర్మన్ త్యాగరాజన్, ఫిలిప్పీన్స్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, సీఈఓ క్రిస్టోఫర్ డి లా క్రూజ్, శేఖర్‌రెడ్డి, సీఐఐ-ఐజీబీసీ జాతీయ ఉపాధ్యక్షుడితోపాటు ప్రముఖ ప్యానల్ చేతుల మీదుగా ఎల్‌అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ చిప్లుంకర్ అందుకున్నారు. కేవీబీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్ఠాత్మక గుర్తింపును గౌరవంగా భావిస్తున్నామన్నారు. నగరంలో పర్యావరణ అనుకూలమైన ప్రజా రవాణాను అందిస్తున్నామన్నారు. సుధీర్ చిప్లుంకర్ మాట్లాడుతూ.. ఐజీబీసీ ప్లాటినం సర్టిఫికేషన్ ఎల్‌అండ్‌టీకి ముఖ్యమైన మైలురాయి అన్నారు. విద్యుత్ పొదుపు, సామర్థ్యం, పర్యావరణ అనుకూల డిజైన్లు, వనరుల సంరక్షణపై సంస్థ దృష్టి కేంద్రీకరిస్తుందని పేర్కొన్నారు.